నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 14 2025

suryachitramagazine@gmail.com



# నాటి బాల నటులే నేటి మన తెలుగు హీరోలు



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 14 2025


నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా... భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా చిన్నారులంతా చిల్డ్రన్స్ డే జరుపుకుంటారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం వేల చిన్నారులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా రూపొందించిన గ్రీటింగ్స్ తెలియజేసి ఆశ్చర్యం పరిచేలా ఆనందింప చేద్దాం... బాల్యం అనేది ప్రతి ఒక్కరికి ఒక వరం అలాంటి బాల్య స్మృతులను నెమరు వేసుకుంటూ బాలల దినోత్సవం శుభాకాంక్షలు...







# నాటి బాల నటులే నేటి మన తెలుగు హీరోలు




బాల నటులుగా ఇండస్ట్రీకి వచ్చి కొన్నేళ్ల పాటు సత్తా చూపించి.. ఆ తర్వాత ఉన్నట్లుండి మాయం అయిపోతుంటారు కొందరు పిల్లలు. చిన్నప్పుడు స్కూల్ వయసులోనే అక్కడా ఇక్కడా బ్యాలెన్స్ చేస్తూ సినిమాల్లో కనిపిస్తారు. ఆ తర్వాత చదువు పేరుతో కొన్నేళ్ల పాటు ఎవరికీ కనిపించకుండా పోతారు. బాల నటులుగా ఇండస్ట్రీకి వచ్చి కొన్నేళ్ల పాటు సత్తా చూపించి.. ఆ తర్వాత ఉన్నట్లుండి మాయం అయిపోతుంటారు కొందరు పిల్లలు. చిన్నపుడు స్కూల్ వయసులోనే అక్కడా ఇక్కడా బ్యాలెన్స్ చేస్తూ సినిమాల్లో కనిపిస్తారు. ఆ తర్వాత చదువు పేరుతో కొన్నేళ్ల పాటు ఎవరికీ కనిపించకుండా పోతారు. ఆ తర్వాత కుర్ర వయసుకు వచ్చాక మళ్లీ వచ్చి సినిమాలు చేస్తుంటారు. అలాంటి కొందరు ఒకప్పటి బాలనటులు ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో హీరోలయ్యారు. అందులో కొందరు సూపర్ స్టార్స్ కూడా ఉన్నారు. మరి వాళ్లెవరో.. వాళ్ల కహానీ ఏంటో చూద్దాం.

**నందమూరి బాలకృష్ణ...** నందమూరి బాలకృష్ణ.. 13 యేళ్ల వయసులో ముఖానికి రంగేసుకున్నారు. ఈయన నటించిన తొలి చిత్రం 'తాతమ్మ కల' 14 యేట విడుదలైంది. ఆ తర్వాత రామ్ రహీమ్ చిత్రంలో బాల నటుడిగా కనిపించారు. అప్పటి నుంచి కంటిన్యూగా నటిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం నటుడిగా 50 యేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకోనున్నారు.

**నందమూరి హరికృష్ణ ...** నందమూరి బాలకృష్ణ కంటే ముందు తెలుగులో బాల నటుడిగా పరిచయమైన తొలి వారసుడుగా హరికృష్ణ రికార్డు క్రియేట్ చేసారు. ఈయన శ్రీ కృష్ణావతారంలో బాలకృష్ణుడిగా నటించారు. ఆ తర్వాత తాతమ్మ కల, తల్లా పెళ్లామా, వంటి చిత్రాల్లో బాల నటుడిగా నటించారు.

**నాగార్జున...** నాగార్జున చంటి పిల్లాడిగా ఉన్నపుడే వెలుగు నీడలు చిత్రంలో తెరపై కనిపించారు. ఆ తర్వాత సుడిగండాలు చిత్రంలో కూడా కనిపించడం విశేషం.

**వెంకటేష్...** విక్టరీ వెంకటేష్ తన తండ్రి డి.రామానాయుడు నిర్మించిన అక్కినేని నాగేశ్వరరావు హీరోగా నటించిన 'ప్రేమ నగర్' సినిమాలో బాల నటుడిగా చిన్నప్పటి సత్యనారాయణ పాత్రలో నటించారు.

**రమేష్‌బాబు...** రమేష్ బాబు చిన్నప్పుడు అల్లూరి సీతారామరాజు, దొంగలకు దొంగ, మనుషులు చేసిన దొంగలు, అన్నాదమ్ముల సవాల్, నీడ, పాలు నీళ్లు చిత్రాల్లో బాలనటుడి నటించారు. ఆ తర్వాత హీరోగా ఎంట్రీ ఇచ్చారు దివంగత సూపర్ స్టార్ కృష్ణ తనయుడు మహేష్ బాబు అన్న రమేష్ బాబు.



**మహేష్ బాబు...** నీడ సినిమాతో మొదలై బాలనటుడిగా దాదాపు 15 సినిమాలు చేసాడు మహేష్ బాబు. ఆ తర్వాత రాజకుమారుడు సినిమాతో 1999లో పరిచయం అయ్యాడు.

**జూనియర్ ఎన్టీఆర్...** బాలనటుడిగా తాతతో కలిసి ఓ సినిమా చేసాడు జూనియర్. కానీ అది విడుదల కాలేదు. ఆ తర్వాత బాల రామాయణంలో నటించాడు. ఆ సినిమా వచ్చిన మూడేళ్లకే నిన్ను చూడాలనితో హీరోగా పరిచయమయ్యాడు.



**కమెడియన్ అలీ....** ఈయన గురించి ప్రత్యేకంగా పరిచయాలు ఎందుకు..? నాలుగేళ్ల వయసున్నపటి నుంచే సినిమాల్లోకి వచ్చేసాడు అలీ. ఎన్నో వందల సినిమాలు చేసాడు. చిన్నప్పటి నుంచి నటిస్తూనే ఉన్నాడు ఈయన. ఇప్పటికే 1000 సినిమాలు చేసుంటాడు ఈ లెజెండరీ కమెడియన్.

**అల్లు అర్జున్ ...** అల్లు అర్జున్.. చిన్నప్పుడు విజేత, స్వాతి ముత్యం సినిమాల్లో బాల నటుడిగా తెరపై కనిపించారు. మంచు మనోజ్ ఎ మంచు మనోజ్ బ్రహ్మ మూవీతో బాలనటుడిగా పరిచయమయ్యారు. ఆ తర్వాత అడవిలో అన్న, మేజర్ చంద్రకాంత్, పెదరాయుడు, పుణ్యభూమి నా దేశం వంటి చిత్రాల్లో బాల నటుడిగా అలరించారు.

3వ పేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం నవంబర్ 14 2025


2వపేజీ తరువాయి...

**తరుణ్...** తెలుగు ఇండస్ట్రీలో లవర్ బాయ్ అంటే తరుణ్ పేరు గుర్తుకొస్తుంది. ఈయన బాలనటుడిగా నేషనల్ అవార్డు కూడా అందుకున్నాడు. కొన్నేళ్లు దూరంగా ఉండి నువ్వే కావాలి సినిమాతో 2000లో పరిచయం అయ్యాడు.

**తనీష్...** చిన్నపుడు ఈయన స్టార్.. చాలా సినిమాలు కూడా చేసాడు. దేవుళు ,, మన్మథుడు లాంటి సినిమాలు తనీష్‌కు మంచి పేరు తీసుకొచ్చాయి. 2008లో రవిబాబు నచ్చావులేతో హీరోగా పరిచయం అయ్యాడు తనీష్.

**బాలాదిత్య...** చిన్నపుడు అన్న లాంటి చాలా సినిమాలు చేసిన బాలాదిత్య.. బి జయ తెరకెక్కించిన చంటిగాడు సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు.

**అఖిల్ అక్కినేని:** సిసింద్రీ సినిమాతో ఏడాది వయసులోనే నటుడు అయ్యాడు అఖిల్. తర్వాత 19 ఏళ్లకు అఖిల్ అంటూ తెలుగు ఆడియన్స్‌ను హీరోగా పలకరించాడు. మొన్నే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాతో మొదటి విజయం అందుకున్నాడు.






**తేజ సజ్జా:** ప్రేమించుకుందాం రాలో వెంకటేష్‌ను ఇబ్బంది పెట్టి.. ఆ తర్వాత ఇంద్ర సినిమాలో నేనున్నానే నాయనమ్మా అంటూ తొడగొట్టిన పిడుగు తేజ సజ్జా. ఓ బేబీలో సమంతతో పాటు నటించి.. ఇప్పుడు జాంబి రెడ్డితో సోలో హీరోగా ప్రమోషన్ అందుకున్నాడు తేజ. వరస సినిమాలు చేస్తూ బిజీ అయ్యాడు ఈ కుర్రాడు.

**నాగ అన్వేష్:** మల్లెపూలు ఎందుకు పెట్టావ్ అంటూ వెంకీతో ఇంట్లో ఇల్లాడు వంటింట్లో ప్రియురాలు సినిమాలో ఆడుకున్న నాగ్ అన్వేష్.. ఈ మధ్యే వినవయ్యా రామయ్యాతో హీరో అయ్యాడు.

**ఆకాశ్ పూరీ:** చాలా సినిమాలు బాల నటుడిగా మెప్పించిన పూరీ జగన్నాథ్ తనయుడు ఆకాశ్.. మూడేళ్ల కింద మెహబూబాతో హీరో అయ్యాడు. ఇప్పుడు రొమాంటిక్ అంటూ వచ్చాడు.




**మనోజ్ నందం:** చత్రపతి సినిమాతో చాలా గుర్తింపు తెచ్చుకున్న మనోజ్ నందం.. హీరోగా మారి అరడజన్ సినిమాలు చేసాడు.

**సంతోష్ శోభన్:** వర్షం సినిమా దర్శకుడు శోభన్ తనయుడు సంతోష్ శోభన్ కూడా బాలనటుడిగానే పరిచయం. ఆ తర్వాత పేపర్ బాయ్ సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు. ఇప్పుడు వరస సినిమాలు చేస్తున్నాడు. ఏక్ మినీ కథ, మంచి రోజులు వచ్చాయి సినిమాలతో బిజీ అయ్యాడు.

**మహేంద్రన్:** దేవి సినిమాలో బాల నటుడిగా సత్తా చూపించి విమర్శకుల ప్రశంసలు అందుకున్న బుడ్డోడు మహేంద్రన్. ఈ మధ్యే ఈయన మాస్టర్ సినిమాలో విలన్ విజయ్ సేతుపతి యుక్త వయసులో ఉన్నపుడు పోషించిన పాత్రలో కనిపించాడు.

## టాలీవుడ్‌లో వచ్చిన బెస్ట్ చిల్డ్రన్స్ మూవీస్ ఇవే..

సిసింద్రీ: నాగార్జున హీరోగా వచ్చిన ఈ చిత్రాన్ని శివ నాగేశ్వరరావు తెరకెక్కించాడు. ఇందులో ఏడాది వయసున్న అఖిల్ కీలక పాత్రలో నటించాడు.

అంజలి: మణిరత్నం ఆల్ టైమ్ క్లాసిక్ సినిమా అంజలి. ఇందులో బేబీ షాలిని నటన అందరి చేత కన్నీరు పెట్టించింది. ఈ సినిమా టైటిల్ సాంగ్ ఇప్పటికీ అద్భుతమే.

లిటిల్ సోల్జర్స్: గుణ్ణం గంగరాజు చేసిన లిటిల్ సోల్జర్స్ సినిమా అప్పట్లో మంచి విజయం అందుకుంది. ఈ సినిమాలో పిల్లల అల్లరి మామూలుగా ఉండదు.

తేజ: తరుణ్ చిన్నపుడే చాలా సినిమాల్లో నటించాడు. అందులో ఆయనే ప్రధాన పాత్రలో నటించిన సినిమా తేజ. దానికి ముందు తర్వాత కూడా ఎన్నో సినిమాల్లో నటించి అవార్డులు కూడా అందుకున్నాడు తరుణ్. అందులో తేజ సినిమా అప్పట్లో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

బాల రామాయణం: గుణశేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అంతా పిల్లలే నటించారు. జూనియర్ ఎన్టీఆర్ ఇందులో రాముడిగా నటించాడు. బాల భారతం: అప్పట్లో శ్రీదేవి శ్రీ కృష్ణుడిగా వచ్చింది బాల భారతం. ఇందులో కూడా ఎక్కువ శాతం పిల్లలే నటించారు. మానవుడే మహనీయుడు అనే పాట ఈ సినిమాలోనిదే.

పసివాడి ప్రాణం: మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాలో హీరో అయినా కూడా.. కథ అంతా చిన్న పిల్లాడి చుట్టూ తిరుగుతుంది. ఆ పాత్రలో సీరియల్ నటి సుజిత నటించింది. పసివాడి ప్రాణం అప్పట్లో ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.

లవకుశ: సీనియర్ ఎన్టీఆర్, అంజలి దేవి సీతారాములుగా నటించిన ఈ చిత్రంలో లవకుశులదే ప్రధాన పాత్రలు. సినిమా అంతా వాళ్ల చుట్టూనే తిరుగుతుంది. లవకుశ నేపథ్యంలోనే ఈ సినిమా ముందుకు సాగుతుంది.

దేవుళ్ళు: కోడి రామకృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ, పృథ్వీ జంటగా నటించినా కూడా.. కథ అంతా వాళ్ల పిల్లల చుట్టూ తిరుగుతుంది. విడిపోతున్న తల్లిదండ్రులను కలపడానికి పుణ్యక్షేత్రాల చుట్టూ తిరిగే ఆ చిన్నారులకు సాక్షాత్తు ఆ దేవుళ్ళే అండగా నిలుస్తారు. ఈ సినిమా మంచి విజయం సాధించింది.

ధోనీ: ప్రకాశ్ రాజ్ నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ గుర్తింపు తెచ్చుకున్నాడు. పూరీ జగన్నాథ్ కొడుకు ఆకాశ్ బాల నటుడుగా నటించిన సినిమా ధోనీ. ఫ్లాపైనా కూడా ఈ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. రాధికా ఆప్టే ఇందులో హీరోయిన్.

కొడుకు దిద్దిన కాపురం: సూపర్ స్టార్ కృష్ణ హీరోగా నటించిన ఈ చిత్రంలో విజయశాంతి హీరోయిన్. అయితే కథ మాత్రం మహేష్ బాబు చుట్టూ తిరుగుతుంది. ఇందులో డ్యూయల్ రోల్ చేసాడు సూపర్ స్టార్. చిన్నపుడే తన నటనతో ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించాడు.






నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





# ఈ శుక్రవారం.. థియేటర్ సినిమాలు! ఒకటి కాదు 70

**ఈ వారాంతం శుక్రవారం థియేటర్లలో సందడి ఓ రేంజ్‌లో ఉండనుంది. నవంబర్ 14వ తేదీ శుక్రవారం దేశవ్యాప్తంగా పలు భాషల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 60 వరకు కొత్త సినిమాలు విడుదలకు సిద్ధమయ్యాయి.**

ఈ వారాంతం శుక్రవారం థియేటర్లలో సందడి ఓ రేంజ్‌లో ఉండనుంది. నవంబర్ 14వ తేదీ శుక్రవారం దేశవ్యాప్తంగా పలు భాషల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 60 వరకు కొత్త సినిమాలు విడుదలకు సిద్ధమయ్యాయి. బాలీవుడ్, టాలీవుడ్, కొలీవుడ్, సాండల్‌వుడ్ నుంచి విభిన్న జానర్లలో ఆసక్తికరమైన చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. రొమాంటిక్ కామెడీలు, థ్రిల్లర్లు, పీరియడ్ డ్రామాలు, యాక్షన్ ఎంటర్‌టైనర్లు ఇలా పలు రకాల చిత్రాలు ఈ వారంలో విడుదల కానున్నాయి.
సినిమా ప్రియులకు ఈ శుక్రవారం ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ డోస్ అందించబోతుంది. ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లుగా ప్రతీ భాషలోనూ పెద్ద సినిమాలు,



కొత్త దర్శకుల ప్రయత్నాలు, యంగ్ హీరోల ఎంట్రీలు ఉన్నాయి. మొత్తం మీద నవంబర్ 14వ తేదీ సినిమా అభిమానుల కోసం పండుగ వాతావరణం తీసుకురాబోతోంది. ఇంకెందుకు ఆలస్యం మరి ఈ ఫ్రై డే ఏ సినిమాలు రిలీజ్ అవుతున్నాయో ఓ లుక్కేయండి మరి.
ఈ వారం సినీ ప్రేమికులకు ఎంటర్టైన్‌మెంట్ పండుగే. పెద్ద హీరోల సినిమాల నుంచి కంటెంట్ బేస్డ్ మూవీస్ అన్నీ ఓటీటీ, థియేటర్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. నవంబర్ రెండో వారంలో రాబోతున్న ఈ చిత్రాలు ఒక్కొక్కటి ఒక్కో జానర్‌లో ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నాయి. మరి ఈ వారం రిలీజవుతున్న థియేటర్, ఓటీటీ మూవీస్ లిస్ట్ చూస్తే..

### థియేటర్ సినిమాలు

దుల్కర్ సల్మాన్, భాగ్య శ్రీ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'కాంత'ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. 1950ల నాటి కాలాన్ని ప్రతిబింబిస్తూ మద్రాస్ నేపథ్యంలో దీనిని రూపొందించారు. రానా దగ్గుబాటి, దుల్కర్ కలిసి స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే మూవీ ట్రైలర్, ఇతర ప్రచార చిత్రాలు విడుదలవగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది.

నాగార్జున- రామ్ గోపాల్ వర్మ కల్ట్ క్లాసిక్ 'శివ' చిత్రం మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దివగంత నటుడు, తెలుగు సినిమా లెజెండ్ అక్కినేని నాగేశ్వర రావు శతజయంతి వేడుకల సందర్భంగా నవంబర్ 14న 'శివ' చిత్రాన్ని రీరిలీజ్ చేస్తున్నారు. 4%ఎ% డాల్బీ అట్మాస్ వెర్షన్ లో దీనిని విడుదల చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రంలో అమల, నాగార్జున జంటగా నటించారు.

చాందిని చౌదరీ- విక్రాంత్ జంటగా నటించిన 'సంతాన ప్రాప్తిరస్తూ' చిత్రం నవంబర్ 14న విడుదల కానుంది. నేటి తరం ఎదుర్కుంటున్న సంతాన లేమి సమస్య ఇతివృత్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో తరుణ్ భాస్కర్, వెన్నెల కిశోర్, అభినవ్ గోమటం తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

### ఓటీటీ సినిమాలు

అమెజాన్ ప్రైమ్

ప్లే డేట్: నవంబరు 12
జియో హాట్ స్టార్
జాలీ ఎల్ఎల్‌బీ : నవంబరు 14
నెట్‌ఫ్లిక్స్

మెరైన్స్: నవంబరు 10
దిల్లీ క్రైమ్ 3: నవంబరు 13
డ్యూడ్ : నవంబరు 14
జీ5

మనోరమా మ్యాక్స్
కప్లింగ్: నవంబరు 14
ఇన్‌స్పెక్షన్ బంగ్లా: నవంబరు 14
మరీన్స్‌జి
ఎలాంటి కష్టతరమైన పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండే అమెరికన్ నౌకాదళ సైనికుల శౌర్యాన్ని వివరించే డాక్యుమెంటరీ సిరీస్ ఇది. మీ హృదయంలో వారి పట్ల గౌరవాన్ని మరింత పెంచుతుంది. దేశం కోసం యువకులు తమ యవ్వనాన్ని ఎలా పణంగా పెడతారో ఈ సిరీస్ చూపిస్తుంది. ఇది ఇవాళ (నవంబర్ 10) ఓటీటీలో రిలీజ్ కానుంది.

ఘోస్టింగ్ – ది స్క్రిప్ట్ ఆఫ్ క్రిస్మస్
చనిపోయిన తర్వాత కూడా జెస్ భూమిపైనే ఉండిపోతుంది. ఆమె ఇక్కడే ఎందుకు చిక్కుకుపోయిందో అర్థం చేసుకోవడానికి తన స్నేహితురాలి సహాయం తీసుకుంటుంది. తను ఘోస్టింగ్ చేసిన బెన్ అనే అబ్బాయితో దీనికి ఏమైనా సంబంధం ఉందా? అనేది ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ఈ థ్రిల్లర్ నవంబర్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజవుతుంది.

### ఎలోవా ది హెూస్టేజ్ – లైవ్ ఆన్ టీవీ

ఒళ్లు గగుర్పొడిచే ఈ డాక్యుమెంటరీ, తన మాజీ ప్రియుడు కిడ్నాప్ చేసిన ఒక టీనేజ్ అమ్మాయి కథను చెబుతుంది. థ్రిల్లింగ్‌గా ఏదైనా చూడాలనుకుంటే ఈ సిరీస్‌ను మిస్ కావొద్దు. ఇది నవంబర్ 12న ఓటీటీలోకి వస్తుంది.

మిసెస్ ప్లేమ్యాన్
భర్త చేతిలో మోసపోయిన తర్వాత, ఒక భార్య ఎరోటిక్ మ్యాగజైన్ నడపాలని నిర్ణయించుకుంటుంది. ఈ కథ ఒక నిజ జీవిత సంఘటన ఆధారంగా తెరకెక్కింది. ఇది నవంబర్ 12న ఓటీటీ డెబ్యూ చేస్తుంది.

హ్యేడ్ ఐ నాట్ సీన్ ది సన్
ఒక యువతి సినిమా కోసం ఒక క్రూరమైన సీరియల్ కిల్లర్‌ను ఇంటర్వ్యూ చేస్తుంది. అప్పుడు అతని గతం, అతని మొదటి ప్రేమకు సంబంధించిన గాయాలు, హృదయ విదారక సంఘటనల చీకటి కోణాలు బయటకు వస్తాయి. ఇది నవంబర్ 13న ఓటీటీలో రిలీజవుతుంది.

లాస్ట్ సమురాయ్ స్టాండింగ్
మీకు రక్తపాతం నచ్చకపోతే, ఈ సిరీస్ మీ కోసం కాదు. కానీ మీరు యాక్షన్ చిత్రాల అభిమాని అయితే, ఈ అద్భుతమైన కథను చూడండి. ఇందులో ఒక కత్తి యోధుడు ఒక ఆటలో పాల్గొంటాడు. అక్కడ అతనికి రెండే మార్గాలు ఉంటాయి. చావడం లేదా గెలవడం. ఈ యాక్షన్ థ్రిల్లర్ కూడా నవంబర్ 13న స్ట్రీమింగ్ కు రానుంది.

టీ యాయ్ – బార్న్ టు బి డెడ్
ఇది 1980ల నాటి ఒక దొంగ కథ. అతను వరుసగా షాకింగ్ సంఘటనలకు పాల్పడి అధికారులు, పరిపాలన వ్యవస్థను కూడా కదిలించాడు. నవంబర్ 13 నుంచి ఇది ఓటీటీలో అందుబాటులో ఉంటుంది.

నో స్లీప్ – టిల్ క్రిస్మస్
ఇది ఒక అబ్బాయి, అమ్మాయి కథ. అబ్బాయి బ్రహ్మచారి, అమ్మాయికి పెళ్లి కాబోతోంది. ఒక విచిత్రమైన సంఘటన తర్వాత, వారు ఒకరికొకరు ఎదురుగా ఉంటే తప్ప నిద్రపట్టని సమస్యతో ఇబ్బంది పడతారు. ఈ మూవీ నవంబర్ 11 నుంచి ఓటీటీలో అందుబాటులో ఉంటుంది.






# బిగ్ బాస్ ఈ వారం నామినేషన్స్‌లో 10 మంది..

## అతను తప్పా అందరూ నామినేట్.. ఎందుకు? ఎవరు ఎవరిని నామినేట్ చేశారంటే?

**బిగ్ బాస్ తెలుగు 9 సీజన్ పదో వారానికి చేరుకుంది. తొమ్మిదో వారంలో ఊహించని విధంగా డబుల్ ఎలిమినేషన్ చోటు చేసుకుంది. బిగ్ బాస్ 9 తెలుగు తొమ్మిదో వారం సింగర్ రాము రాథోడ్ సెల్ఫ్ ఎలిమినేట్ కాగా.. నటుడు సాయి శ్రీనివాస అతి తక్కువ ఓటింగ్‌తో ఎవిక్షన్ అయి వెళ్లిపోయిన విషయం తెలిసిందే.**

ఇద్దరి ఎలిమినేషన్‌తో బిగ్ బాస్ 9 తెలుగులో 11 మంది కంటె స్టెంట్స్ మాత్రమే మిగిలారు. వారికి కుర్చీలో పెట్టి బురద వేసే నామినేషన్ ప్రక్రియ పెట్టారు. బిగ్ బాస్ తెలుగు 9 ఈ వారం నామినేషన్స్ పూర్తి అయిపోయాయి. ఈసారి సింగిల్ నామినేషన్స్ తోనే కంటెస్టెంట్స్ నామినేట్ అయ్యారు.

ఒక్కొక్కరికి ఒక్కొక్కరిని మాత్రమే నామినేట్ చేసే అధికారం ఇచ్చాడు బిగ్ బాస్. జబర్దస్త్ కమెడియన్ ఇమ్మాన్యుయేల్‌తో బిగ్ బాస్ ఈ వారం నామినేషన్స్ ప్రారంభం అవుతుంది. భరణి శంక ర్‌ను ఇమ్ము నామినేట్ చేస్తాడు. తనకంటే తనూజ బెస్ట్ ప్లేయర్ అని ఒప్పుకోవడం ఏంటీ అనే కారణంతో భరణిని ఇమ్మాన్యుయెల్ నామినేట్ చేశాడు.

**ఏకంగా నలుగురు**

గౌరవ్ గుప్తాను తనూజ గౌడ, డీమాన్ పవన్, సంజన గల్రాని, దివ్య నిఖితా నలుగురు నామినేట్ చేశారు. అలాగే, దివ్యను రీతూ చౌదరి, భరణి శంకర్ నామినేట్ చేశాడు. వీటిలో దివ్యను భరణి శంకర్ నామినేట్ చేయడం హైలెట్‌గా నిలిచింది. ఎప్పుడు దివ్యతో ఉండే భరణి నామినేట్ చేయడం అందరిని షాక్‌కు గురి చేసింది.

నిఖిల్‌ను కమెడియన్ సుమన్ శెట్టి, కల్యాణ్ పడాల ఇద్దరు నామినేట్ చేశారు. రీతూ చౌదరిని నిఖిల్ నాయర్ ఒక్కడే నామినేట్ చేశాడు. ఒక్క ఓట్‌తోనే రీతూ చౌదరి నామినషన్స్‌లోకి వచ్చింది. సంజన కూడా సింగిల్ ఓట్‌తోనే నామినేట్ అయింది. రీతూ, భరణి, సంజన ముగ్గురు ఒక్కరు ఓట్ వేయడంతోనే ఈ వారం నామినేషన్స్‌లోకి వచ్చారు.

**మొదట ఆరుగురు మాత్రమే**

అలాగే, గౌరవ్ గుప్తా అత్యధికంగా నలుగురి ఓట్లతో నామినేట్ అయ్యాడు. నామినేషన్స్ ప్రక్రియ పూర్తి అయిపోయేసరికి ఆరుగురు మాత్రమే నామినేషన్స్‌లో ఉన్నారు. కానీ, అనంతరం ఈ వారం హౌజ్ మొత్తం నామినేషన్స్‌లో ఉంటుందని పెద్ద ట్విస్ట్ ఇచ్చాడు బిగ్ బాస్.

అయితే, కెప్టెన్‌గా ఉన్న ఇమ్మాన్యుయెల్‌ను నామినేషన్స్‌లో ఉం చాలా వద్దా అనేది కంటెస్టెంట్స్ చేతిలో పెట్టి మెలిక పెట్టాడు బిగ్ బాస్. అందుకు సీక్రెట్ ఓటింగ్ నిర్వహించాడు. అప్పుడు కూడా అందరూ ఇమ్ముని నామినేట్ చేయలేదు. ఒక్క భరణి శంకర్ మాత్రమే ఇమ్మాన్యుయెల్‌ను నామినేట్ చేస్తూ ఓట్ వేశాడు.

**నామినేషన్స్ నుంచి సేఫ్**

కానీ, మెజారిటీ ఎక్కువగా ఇమ్మాన్యుయెల్ ఈ వారం బిగ్ బాస్ నామినేషన్స్‌లో ఉండకూడదని ఓట్లు వచ్చాయి. దాంతో ఒక్క ఇమ్మాన్యుయెల్ బిగ్ బాస్ తెలుగు 9 ఈ వారం నామినేషన్స్ నుంచి తప్పించుకున్నాడు. ఇలా బిగ్ బాస్ ఇచ్చిన అవకాశాన్ని కూడా పక్కన పెట్టేశారు మిగతా హౌజ్‌మేట్స్.

మొత్తంగా బిగ్ బాస్ 9 తెలుగు పదో వారం నామినేషన్స్‌లో పది మంది నామినేట్ అయ్యారు. వారిలో గౌరవ్ గుప్తా, భరణి శంకర్, దివ్య నికితా, తనూజ పుట్టస్వామి, రీతూ చౌదరి, సంజన గల్రాని, డిమాన్ పవన్, కల్యాణ్ పడాల, సుమన్ శెట్టి, నిఖిల్ నాయర్ పది మంది ఉన్నారు.

బిగ్ బాస్ సీజన్ 9లో ఈ వారం బీబీ రాజ్యం ఆట మొదలైంది. మంగళవారం ఎపిసోడ్ లో బిగ్ బాస్ రాజు, రాణులుగా కళ్యాణ్, దివ్య, రీతు లను ఎంపిక చేశాడు. వారితోనే నలుగురు కామం డర్స్, నలుగురు ప్రజలను ఎంపిక చేయమని చెప్పాడు. తనూజ, డీమాన్ పవన్, నిఖిల్, సంజన కమాండర్స్‌గా ఎంపిక చేయబ డ్డారు ఇక మిగిలిన నలుగురు ఇమ్మాన్యుయెల్, భరణి, సుమన్ శెట్టి, గౌరవ్ రాజ్య ప్రజలుగా ఉన్నారు. ఇక కమాండర్స్‌గా ఉన్న వారు కొనసాగాలంటే కొన్ని టాస్క్‌లు ఆడాలి. మొదటి టాస్క్ లో బుట్టలో బాల్స్ వేయకుండా చూడాలి. తనూజ సుమన్ శెట్టి కి సపోర్ట్.. ఈ టాస్క్‌లో నలుగురు కమాండర్స్ తనూజ, డీమాన్ పవన్, సంజన, నిఖిల్ పాల్గొన్నారు. ఐతే తనూజ మొదట సేఫ్ అయ్యింది. ఈ టాస్క్ 3వ రౌండ్‌లో నిఖిల్ గెలిచి సంజనని రిస్క్ లో పెట్టాడు. ఇక సంజన ప్రజల్లో ఒకరితో బిల్డింగ్ టాస్క్ ఆడాలని బిగ్ బాస్ చెప్పగా సుమన్ శెట్టిని ఎంపిక చేసుకుంటుంది. ఇచ్చిన బ్లాగ్స్‌లో 6 పెట్టెలను సంజన, సుమన్ శెట్టి ఇద్దరు పెడతారు. ఐతే ఈ టాస్క్ లో తనూజ సుమన్ శెట్టికి సపోర్ట్ చేస్తుంది. ఈ టాస్క్ కి సంచాలకులుగా ఉన్న కళ్యాణ్ సంజనాని గెలిపిస్తాడు. ఇద్దరు ఆరు బాక్స్‌లను పెడతారు కానీ సుమన్ శెట్టి ముందు ఆరో బాక్స్ నిలబెడతాడు. ఆ ప్రకారం తనూజ అతనికి సపోర్ట్ చేస్తుంది. కానీ అతని బిల్డింగ్ కరెక్ట్‌గా ఉండదు. సంజన బిల్డింగ్ కరెక్ట్‌గా ఉంది. అందుకే కళ్యాణ్ సంజనని గెలిపిస్తాడు. ఈ డెసిషన్ టైం లో తనూజ కళ్యాణ్ మీద నీకు ఇష్టం వచ్చినట్టు రూల్స్ మార్చేస్తావా.. ముందు హైట్ మ్యాటర్ అన్నావ్ కదా అని వాదించింది. నువ్వు రాంగ్‌గా పోట్రే చేయాలని చూడకు.. నువ్వు సంచాలక్ అయితే ఏం చేస్తావ్ అని తనూజని అడుగుతాడు కళ్యాణ్ అప్పుడు ఆమె సుమన్‌ని విన్ చేస్తా అంటే నేను అలా చేయను సంజనాని చేస్తానని చెబుతాడు. ఈ టాస్క్ డెసిషన్ టైంలో తనూజ కళ్యాణ్‌తో వాది స్తుంది. ఐతే కళ్యాణ్ నువ్వు రాంగ్‌గా పోట్రే చేయాలని చూడకు అని అరుస్తాడు. ఫైనల్‌గా సంజన టాస్క్ విన్ అయ్యి తన కమాం డర్ షిప్ కాపాడుకుంటుంది. ఐతే టాస్క్ అయిన తర్వాత కళ్యాణ్ మళ్లీ పునరాలోచనలో పడతాడు. తనూజ ప్రతి విషయంలో తను అనుకున్నదే జరగాలని చూస్తుంది.





శ్రీలీలకు లక్కంటే లక్ అని తోటి హీరోయిన్స్ అనుకుంటున్నారు. అందుకు కారణం.. ఇప్పటి వరకు ఆమె దాదాపుగా 14 మూవీస్‌లో నటిస్తే అందులో రెండు నుంచి మూడు హిట్స్ మాత్రమే ఉన్నాయి. అవకాశాలు మాత్రం తగ్గటం లేదు. సక్సెస్ లేకపోతే మన మేకర్స్ పెద్దగా పట్టించుకోరు. అయితే శ్రీలీల విషయంలో మాత్రం పరిస్థితి రివర్స్‌లో ఉంది. ఇప్పటికే తెలుగులో స్టార్స్ హీరోస్‌తో ఆడిపాడుతోన్న ఈ ముద్దుగుమ్మ అలాగే బాలీవుడ్ డెబ్యూకి కూడా రంగం సిద్ధమవుతుంది. తమిళంలో పరాశక్తి మూవీతో ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే.

సుధాకొంగర దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పరాశక్తి రిలీజ్ కాకముందే మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో ఈ డాక్టర్ పిల్ల చాన్స్ కొట్టేసిందంటున్నాయి కోలీవుడ్ సర్కిల్స్. అది కూడా శివ కార్తికేయన్‌తోనే కావటం విశేషం. శివ కార్తికేయన్ హీరోగా సిబి చక్రవర్తి డైరెక్షన్‌లో ఓ డార్క్ కామెడీ మూవీ తెరకెక్కనుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలోనూ శ్రీలీలనే కథానాయికగా నటించనుందని టాక్. కొన్ని రోజుల్లోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుందన్నట్లు సమాచారం.

ఈ రెండు సినిమాలతో పాటు మరికొన్ని తమిళ ప్రాజెక్టులను లైనప్ చేయటానికి కథలను వింటుందోట ఈ సొగసరి. తెలుగులో అవకాశాలు తగ్గిని కోలీవుడ్‌లో బిజీ కావాలనుకుంటోందని క్లోజ్డ్ సర్కిల్స్ అంటున్నాయి. పరాశక్తి సినిమాలో స్టూడెంట్ లీడర్ పాత్రలో శ్రీలీల కనిపించబోతుంది. మరో వైపు ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ కళ్యాణ్ సరసన ఈ ముద్దుగుమ్మ నటించింది. ఆ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ కానుంది. స్టార్ హీరోయిన్ శ్రీలీల లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. స్టైలిష్ లుక్‌లో ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది.




# బర్త్‌డే స్పెషల్

20 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో యాక్టివ్‌గా ఉన్న సౌత్ స్టార్ నయనతార తన అద్భుతమైన నటనా ప్రతిభతో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. స్ట్రిక్ట్ గవర్నమెంట్ ఆఫీసర్ అయినా, రేప్ సర్వైవర్ స్టోరీలో నటి అయినా నయనతార ప్రతి పాత్రకు ప్రాణం పోస్తుంది. నవంబర్ 18 నయనతార తన 38వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ప్రస్తుతం దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ధనిక నటీమణులలో ఒకరైన నయనతార నికర ఆస్తుల విలువ, జీవనశైలి ఎలా ఉంటుందో తెలుసా..? నయనతార సౌత్ ఇండియన్ సినిమాలో అత్యధిక అభిమానులు కలిగి, ధనిక నటీమణులలో ఒకరు. తన చరిష్మాతో, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను అలరించారు. విభిన్న పాత్రల్లో ఎన్నో హిట్ సినిమాలను అందించారు. నివేదికల ద్వారా అందిన సమాచారం మేరకు.. నటి నయనతార విలువ $22 మిలియన్లు అంటే దాదాపు రూ.165 కోట్లు. ఆమె సినిమాలు, పలు బిజినెస్‌ల ద్వారా బాగానే సంపాదిస్తున్నారు. జయం రవి రాబోయే చిత్రానికి రూ. 10 కోట్లు వసూలు చేసిన తర్వాత నయనతార ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమాలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటి. రియల్ ఎస్టేట్ రంగంలోనూ నయనతార బాగానే పెట్టుబడులు పెట్టారు. భారతదేశ వ్యాప్తంగా అనేక ఫ్లాట్లను కలిగి ఉందని ఓ వేదిక వెల్లడించింది. నయనతారకు హైదరాబాద్‌లోనే రెండు ఖరీదైన భవంతులు ఉన్నాయి. బంజారాహిల్స్‌లోని ఒకదాని ధర దాదాపు రూ.15 కోట్లు. చాలా మంది జాబితా దక్షిణాది తారలు బంజారాహిల్స్‌లోనే నివసిస్తున్నారు. నయనతారకు చెన్నైలో రెండు 4 బిహెచ్‌కె గృహాలు ఉన్నట్టు సమాచారం. ఒక్కొక్కటి రూ.100కోట్లపై మాటేనని తెలిసింది. దక్షిణాది నటికి చెన్నై, హైదరాబాద్, కొచ్చి మధ్య ప్రయాణించడానికి ఆమె ఉపయోగించే ప్రైవేట్ జెట్ కూడా ఉంది. తన ప్రైవేట్ జెట్‌తో పాటు, నటికి కార్లంటే చాలా ఇష్టమట. నయనతార రూ. 88 లక్షల విలువైన మెర్సిడెస్ జీఎల్ఎస్ 350డి  రూ. 74.50 లక్షల విలువైన బిఎమ్ 5 సిరీస్‌న ఉంది. ఆమె BMW 7-సిరీస్, టయోటా ఇన్నోవా క్రిస్టా, ఫోర్డ్ ఎండీవర్,రూ. 1.76 కోట్ల విలువైన ఇతర వాహనాలు కూడా ఉన్నట్టు సమాచారం. నయనతార తన బ్రాండ్ ఇమేజ్ పెట్టుబడి ఇతర యాడ్స్ రూపంలో రూ. 5 కోట్లు సంపాదిస్తుంది. ఆమె తనిష్క్, టాటా స్కై, కే బ్యూటీ, ఉజాలాతో సహా అనేక ప్రసిద్ధ సంస్థలతో పని చేసింది. 'ది లిప్ బామ్ కంపెనీ' ద్వారా రెనిటా రాజన్‌తో కలిసి సొంతంగా చర్మ సంరక్షణ బ్రాండ్‌ను ప్రారంభించారు.





తాజాగా అవ్‌నీత్ కౌర్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అవ్‌నీత్ కౌర్ పలు టీవీ షోస్, ధారావాహికల్లో నటించింది. అవ్ నీత్ కౌర్ భారతీయ చలనచిత్ర నటి. ఆమె 2014లో విడుదలైన 'మర్దానీ' సినిమా ద్వారా సినిమారంగంలోకి అడుగుపెట్టారు. తాజాగా అవ్‌నీత్ కౌర్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. వైట్‌కలర్ డ్రెస్‌లో చిన్న స్కార్ఫ్‌ను మెడకు కట్టి కూల్‌గా కూలింగ్ గ్లాస్‌తో స్టైలిష్ హ్యాండ్‌బ్యాగ్‌తో ఎంతో పాష్ లుక్‌లో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



భారతీయ సినిమా కీర్తిని కొత్త శిఖరాలకు చేరుస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ నట ప్రస్థానం నేటికి 23 ఏళ్లకు చేరుకుంది. ఈశ్వర్ సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది. ఈశ్వర్ తర్వాత వరుసగా 'రాఘవేంద్ర', 'వర్షం', 'అడవిరాముడు', 'చక్రం', 'ఛత్రపతి', 'పౌర్ణమి', 'యోగి', 'మున్నా' 'బుజ్జిగాడు' 'బిల్లా', 'ఏక్‌నిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'రెబల్', 'మిర్చి' వరకు ప్రభాస్ జర్నీ ఒక ఫేజ్ అయితే బాహుబలితో ఆయన పాన్ ఇండియా జర్నీ బిగిన్ అయ్యింది. బాహుబలి రెండు చిత్రాల తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఏడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకుంటున్నాడు. ప్రభాస్ రెండు సార్లు(బాహుబలి 2, కల్కి 2898 ఏడి) వెయ్యి కోట్ల రూపాయల గ్రాస్ సినిమాలను ఖాతాలో వేసుకోవడం ఒక రేర్ రికార్డ్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియన్లకుపైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా ప్రభాస్ నిలిచారు. ప్రభాస్ తొలి సినిమా "ఈశ్వర్" 2022, నవంబర్ 11న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ రోజును రెబల్ ఫ్యాన్స్ తో పాటు మూవీ లవర్స్‌కు స్పెషల్ డేగా గుర్తుంచుకుంటారు. రెబల్ స్టార్ నట ప్రస్థానం 23 ఏళ్లకు చేరుకున్న సందర్భాన్ని సెలబ్రేట్ చేస్తూ ఆయన కొత్త సినిమా "రాజా సాబ్" నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అల్ట్రా స్టైలిష్ లుక్ లో సరికొత్త మేకోవర్‌లో ప్రభాస్ ఆకట్టుకుంటున్నారు. ప్రభాస్ కెరీర్‌లో మరో ప్రెస్టీజియస్ మూవీగా తెరకెక్కుతున్న "రాజా సాబ్" సినిమా వచ్చే సంక్రాంతి పండుగకు జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మరోవైపు రెబల్ స్టార్ ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు లైనప్ చేసుకున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టీ సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఫౌజీ%ొ%ప్రభాస్ చేస్తున్న హ్యూజ్ ప్రాజెక్ట్స్. వీటితో పాటు వైజయంతీ మూవీస్ నిర్మాణంలో దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందించనున్న కల్కి 2 కూడా ప్రభాస్ లైనప్ లో ఉంది. ప్రభాస్ చేస్తున్న ఈ సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సరికొత్త సంచలనాలు సృష్టించబోతున్నాయి.



సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 14 2025




మిషా నారంగ్ ఒక భారతీయ చిత్ర నటి, తెలుగు సినిమా పరిశ్రమలో ప్రధానంగా పనిచేశారు. 2021లో తెల్లవారితే గురువారం మిషా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. బ్యూటీ మిశా నారంగ్ హాట్ షోతో రెచ్చిపోయింది. బోల్డ్ ఫోజులతో రెచ్చిపోయింది. ఈ భామ తెలుగులో అన్ని థ్రిల్లర్ సినిమాలే చేసింది. ఈ ముద్దు గుమ్మ పిక్స్ పై ఓ లుక్కేయండి. బ్యూటీ మిశా నారంగ్ హాట్ షోతో ఎలా రెచ్చిపోయిందో. బ్లాక్ డ్రెస్‌లో ఈ భామ అందాల విందు వడ్డించేసింది. మిశా నారంగ్ ఫొటోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. కుర్రకారు కంటికి కునుకు లేకుండా చేస్తుంది. తన హాట్ హాట్ ఫొటోలతో ఇంటర్‌నెట్‌ని హీట్ ఎక్కిస్తుంది.

క్యూట్, స్టన్నింగ్, బ్యూటిఫుల్ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. తెలుగులో తెల్లవారితే గురువారం సినిమాతో ఫిల్మ్ ఇండస్ట్రీలో డెబ్యూ చేసింది మిశా నారంగ్. తెలుగులో మిశా నారంగ్ మిస్సింగ్, సీఎస్ఐ సనాతన్, ది 100 సినిమాలు చేసింది. ఇవన్నీ థ్రిల్లర్లే కావడం విశేషం. తెలుగుతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేసింది మిశా నారంగ్. సోషల్ మీడియాలో ఇలా హాట్ షోతో ఫ్యాన్స్ ను ఫిదా చేస్తుంటోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 14 2025




యువ హీరో అల్లు శిరీష్‌తో బడ్డీ మూవీ చేసిన ప్రిషా సింగ్.. సామజిక మాధ్యమాల్లో రెచ్చిపోతోంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. నేటితరం కుర్ర హీరోయిన్ల రూటే సపరేటు. అవకాశాల కోసం అందాల ఆరబోతకు అస్సలు తగ్గడం లేదు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అందాల గాలం వేస్తూ నెట్టింట హాట్ టాపిక్ అవుతున్నారు. అదే లిస్టులో ఉంది యంగ్ హీరోయిన్ ప్రిషా సింగ్. సోషల్ మీడియా కారణంగానే తనకు తొలి సినిమా చేసే అవకాశం దక్కిందని ప్రిషా సింగ్ చెబుతోంది. తన ఫోటోలు చూసి ఆడిషన్‌కు పిలిచారని చెప్పింది. ఇలా తెలుగు చిత్ర పరిశ్రమలో నటించడం తనకొక మంచి అనుభూతి ఇచ్చిందని ఆమె చెప్పింది. 'బడ్డీ' సినిమాకు శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. స్టూడియో గ్రీన్ ఫిలిమ్స్ పతాకం మీద కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించిన ఈ సినిమా గత నెలలో థియేటర్స్‌లో విడుదలయింది. అల్లుశిరీష్ హీరోగా వచ్చిన 'బడ్డీ' సినిమాతో ప్రిషా సింగ్ టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తనకు వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే ఇష్టమని చెప్పింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో రీసెంట్‌గా దీనికి సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తుంటానని పేర్కొంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 14 2025




ఈ మధ్య కాలంలో దక్ష నాగర్కర్ అవకాశాలను పెద్దగా దక్కించుకోవట్లేదు. అయితేనేం సోషల్ మీడియాలో మాత్రం రచ్చ చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా కొన్ని బోల్డ్ ఫొటోలను షేర్ చేసింది. అవి మీకోసమే. తెలుగు చిత్ర పరిశ్రమలో నిలదొక్కుకోవడం హీరోయిన్లకు చాలా కష్టమైన పని. అందుకే చాలా మంది బ్యూటీలు అందం, టాలెంట్ ఉన్నా సరైన అవకాశాలను అందుకోవడం లేదు. అలాంటి వారిలో బొద్దుగుమ్మ దక్ష నాగర్కర్ ఒకరు. సినిమాల్లోకి రాకముందు దక్ష నాగర్కర్ డాక్టర్ అవ్వాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం కార్డియాలజిస్ట్‌గా కోర్స్ పూర్తి చేయాలని భావించింది. కానీ, అనుకోకుండానే మోడలింగ్ రంగంలోకి ప్రవేశించింది. అందాల ప్రపంచంలో తన గ్లామర్‌తో మైమరపించిన దక్ష నాగర్కర్.. ఆ తర్వాత చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సి వచ్చింది. అదే సమయంలో మోడల్‌గా మంచి గుర్తింపును తెచ్చుకుంది. మోడల్‌గా యమ హైలైట్ అయిన దక్ష నాగర్కర్‌కు ఎన్నో సినిమా ఇండస్ట్రీల నుంచి ఆఫర్లు వచ్చాయి. ఈ క్రమంలోనే 'ఏకే రావు.. పీకే రావు' అనే తెలుగు సినిమాతో కెరీర్ మొదలు పెట్టింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 14 2025




ప్రముఖ నటి ఆకాంక్ష పూరి తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హిందీ, తమిళ, మాళయాళ చిత్రాలతో పాటు పలు సిరీయళ్లలో కూడా ఆకాంక్ష మెప్పించారు. మోడల్‌గా కొనసాగుతూ హాట్ ఫొటోలతో అభిమానులను కట్టిపడేస్తున్నారు. ఇక, ఓ ప్రముఖ సిరీయల్‌లో పార్వతి దేవీ పాత్రలో నటించిన ఆకాంక్ష మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే కొన్ని కారణాలతో ఆమె ఆ సీరియల్ నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆరు నెలల తర్వాత ఇటీవలే తిరిగి ఆ సీరియల్‌లో నటించనున్నట్టు వెల్లడించింది.

ప్రముఖ నటి ఆకాంక్ష పూరి తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హిందీ, తమిళ, మాళయాళ చిత్రాలతో పాటు పలు సిరీయళ్లలో కూడా ఆకాంక్ష మెప్పించారు. మోడల్‌గా కొనసాగుతూ హాట్ ఫొటోలతో అభిమానులను కట్టిపడేస్తున్నారు. ఇక, ఓ ప్రముఖ సిరీయల్‌లో పార్వతి దేవీ పాత్రలో నటించిన ఆకాంక్ష మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే కొన్ని కారణాలతో ఆమె ఆ సీరియల్ నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆరు నెలల తర్వాత ఇటీవలే తిరిగి ఆ సీరియల్‌లో నటించనున్నట్టు వెల్లడించింది.

బాలీవుడ్ నటి నటులకు ఎక్కువగా లగ్జరీ కార్లంటే చాలా ఇష్టం, మార్కెట్లోకి ఏదైనా కొత్త మోడల్ విడుదల అయిందంటే చాలు దాని గురించి వాకబు చేసి తమకు నచ్చే విధంగా ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి తమ గ్యారేజీలో పెట్టుకుంటారు. బాలీవుడ్ నటి, ప్రముఖ మోడల్ ఆకాంక్ష పూరి (akanksha puri) ఈ మధ్య కొత్తగా ఒక లగ్జరీ కారును కొనుగోలు చేశారు. ఈమె కొన్నటువంటి కారు ల్యాండ్ రోవర్ డిఫెండర్ (landrover defender). డీలర్ నిర్వహించిన వేడుకలో ఆకాంక్ష తన కొత్త SUVని డెలివరీ తీసుకుంటున్నట్లు ఒక వీడియోలో కనిపించింది. ‘కార్ హోల్‌సేల్ బజార్’ అనే షోరూమ్ నిర్వహణ ప్రమోషనల్ వీడియో కోసం ఈ డెలివరీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో విపరీతంగా షేర్ అవుతోంది. ఆమె లగ్జరీ కారు కొనుగోలు సంఘటనతో పాటు, ఈ వీడియో నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఆకాంక్ష పూరి స్టైల్, ఆమె స్పందన, వీడియో క్లిప్ ఇవన్నీ ఈ వైరల్ కంటెంట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చేశాయి. ఒక కార్ డెలివరీ ఈ స్థాయిలో గ్రాండ్‌గా జరుగుతుందని ఎవరు ఊహించగలరు? షోరూమ్ మొత్తం ఒక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కారును డెలివరీని ఎప్పటికి గుర్తిండిపోయేలా క్రాకర్స్ కాలుస్తూ ఘనంగా నిర్వహించారు. కారు టైర్ల స్పీడ్ లిమిట్ ఎంతో తెలుసా? ఈ కోడ్ తెలియకపోతే ప్రమాదమే కాదు, ఇన్సూరెన్స్ క్లెయిమ్ కూడా రాదు ఈ సందర్భంలో నటి ధరించిన దుస్తులు షోరూమ్ సిబ్బందితో పాటు హాజరైన వారందరినీ ఆకట్టుకున్నాయి. లగ్జరీ, స్టైల్, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన డిఫెండర్ కారును సొంతం చేసుకుని తన కలను నెరవేర్చుకున్నారు. డెలివరీ కోసం డీలర్‌షిప్‌కి రాగానే, అక్కడున్న సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. తన బివిఎమ్‌లో ఎంట్రీ ఇచ్చి, కొత్త కారును తీసుకోవడానికి సంతోషంగా ముందుకు వచ్చింది. ఈ ప్రత్యేక సందర్భంలో ఆమె ఆనందంతో కేక్ కట్ చేసి, అక్కడున్న వారితో తన సంతోషాన్ని పంచుకుంది స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకునే డిఫెండర్ దగ్గర ఆమె కొన్ని ఫోటోలకు స్టైలిష్‌గా పోజులిచ్చింది. ఆకాంక్షతో పాటు, అనేక టాప్ ఇండియన్ సెలబ్రిటీలు ఈ లగ్జరీ SUV తమ గ్యారేజ్‌లో ఉంచుకున్నారు. ఇంకా ఆశ్చర్యం కలిగించే విషయమేంటంటే, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఈ డిఫెండర్‌నే ఉపయోగిస్తున్నారు. దేశంలో అందరూ ఈ కంపెనీ ఈవీ కార్లే కొంటున్నారు.. అమ్మకాల్లో కొత్త చరిత్ర సృష్టించింది ఈ లెజెండరీ (షార్ట్ వీల్‌బేస్), **110** (స్టాండర్డ్ వీల్‌బేస్), **130** (లాంగ్ వీల్‌బేస్)లో అందుబాటులో ఉండగా, నటి **110** మోడల్‌ను ఎంచుకుంది. భారతీయ మార్కెట్లో దీని ప్రారంభ ధర వచ్చేసి రూ. **1.03** కోట్లు. అయితే ఇది కేవలం ఎక్స్ షోరూమ్ ధర మాత్రమే. నగరాలను బట్టి ఆన్‌రోడ్ ధర మరింత ఎక్కువగా ఉంటుందని అందరు గమనించాలి. ఈ డిఫెండర్ **110** మూడు ఇంజన్ వేరియంట్లలో లభిస్తుంది.

టిక్ టాక్ స్టార్‌గా పేరొందిన కంగనా శర్మ గ్రేట్ గ్రాండ్ మస్తీ సినిమాతో 2016లో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమాలో కంగనా హొయలు ప్రేక్షకులను కట్టిపెడేలా చేసింది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే కంగనా లేటెస్ట్ ఫోటోలు షేర్ చేసింది. కంగనా శర్మ 1989లో హర్యానాలో జన్మించింది. ముంబైకి మారిన ఈ అమ్మడు మోడలింగ్ ద్వారా రంగుల ప్రపంచంలోకి వచ్చింది. తూ సూరజ్ మే సాంజ్ టివి షో తేరే జిస్మ్ 2 మ్యూజిక్ అల్బమ్, పియాజీ వెబ్ సిరీస్ కపిల్ శర్మ షోలో టీచర్‌గా కైపెక్కే మాటలతో పాపులారిటీ సాధించింది. కంగనా శర్మ నటన బాలీవుడ్ హీరోయిన్‌గా కన్నా బోల్డ్ సీన్లతో కుర్రకారుకు వెర్రెత్తిస్తోంది. తనకు విదేశీ వాహనాల కన్నా స్వదేశీ వాహనాలే ఇష్టమని మహీంద్ర 700 తన పెవరేట్ అని కంగనా చెప్పుకొచ్చింది. ఇటీవల ఓ ఫోటో షూట్ లో పాల్గొన్న కంగనా తన అందాలు ఆరబోసింది. సినిమాలు, వెబ్ సీరీస్ తో పోలిస్తే సోషల్ మీడియాలో హంగామా చేస్తుంది. పెళ్లి గురించి కంగనా శర్మను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రశ్నించగా తడుముకోకుండా జవాబు ఇచ్చింది. తనకు యోగేష్ అనే బాయ్ ఫ్రెండ్ ఉన్నాడని.. ఇద్దరం రెండేళ్లుగా స్నేహంగా ఉన్నా పెళ్లి విషయంలో నో చెప్పినట్టు కంగనా వెల్లడించింది. కుటుంబ పోషణ తన బాధ్యతే అని ఇప్పుడు పెళ్లి చేసుకుంటే తన కుటుంబం ఇబ్బందుల పాలవుతుందని సున్నితంగా పెళ్లి వ్యవహారాన్ని పక్కన పెట్టినట్టు వెల్లడించింది.





దక్షిణ భారత సాంస్కృతి సంప్రదాయం, సృజనాత్మకత కలగలిపిన కౌశిక్ గోల్డ్ డైమండ్స్ తన తాజా క్యాంపెయిన్ లాంచ్ చేసింది. ఈ కొత్త క్యాంపెయిన్ లో ఆభరణాల అందానికి జీవం పోసిన జాన్వి స్వరూప్ ఘట్టమనేని తన ఫస్ట్ ఆన్-స్క్రీన్ ప్రజెన్స్ తో అందరిని ఆకట్టుకుంది.

నటి దర్శకురాలు మంజుల ఘట్టమనేని కుమార్తెగా, సూపర్ స్టార్ కృష్ణ గారి మనవరాలిగా జాన్వి కళాత్మక వారసత్వానికి ప్రతీక. ఆత్మవిశ్వాసంతో, అభిరుచితో, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఆమె ప్రజెన్స్ ప్రత్యేకంగా నిలిచింది. బ్రాండ్ క్రియేటివ్ టీమ్ మొదట జాన్వి ఫోటోలు సోషల్ మీడియాలో చూసిన వెంటనే మెస్మరైజ్ అయ్యారు.

కౌశిక్ గోల్డ్ డైమండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కునాల్ మాట్లాడుతూ.. జాన్వి లో ఒక క్లాసిక్ టచ్, డిజైన్ చేయలేని ఒక అరుదైన బ్యూటీ ,అథెంటిసిటీ వుంది. ఆమెను మొదటిసారి పరిచయం చేసే గౌరవం మాకు దక్కడం ఆనందంగా ఉంది. ఇది డెస్టినీ మాకే అప్పగించిన అవకాశంలాగా అనిపించింది. జాన్వి మా బ్రాండ్ విలువలన్నింటినీ ప్రతిబింబిస్తుంది."

సినిమాటిక్ స్టయిల్‌లో అద్భుతంగా తెరకెక్కిన ఈ యాడ్ ఫిలింలో జాన్వి, కౌశిక్ ఆభరణాలతో మెరిసిపోతుంది. ప్రతి ఆభరణం ఒక కథ చెబుతుంది, ప్రతి ఫ్రేమ్ భావోద్వేగంతో వెలుగుతుంది. బ్రైడల్, డైమండ్ కలెక్షన్‌లలో ఆమె అలంకరించుకున్న తీరు కెమెరా కోసం పుట్టిన స్టార్ లా సహజమైన సొగసుతో ఆకట్టుకుంది.

ఈ ఫిలిం కేవలం ఆభరణాల గురించి మాత్రమే కాదు.. భావోద్వేగాల గురించి కూడా. ఒక మహిళ తనను తాను ఆభరణాలతో కాకుండా, ఆత్మవిశ్వాసంతో అలంకరించుకునే ఆ క్షణాన్ని ఇది ప్రజెంట్ చేస్తోంది. అద్భుతమైనరంగులు, శాశ్వతమైన స్వరాలు, గ్రేట్ విజువల్స్ ద్వారా ఈ క్యాంపెయిన్ నిజమైన అందం మనసులోంచే వెలుగుతుందనే కౌశిక్ ఫిలాసఫీని ప్రతిబింబిస్తుంది.

యాడ్ ఫిల్మ్ డైరెక్టర్ ఎస్.ఎల్.ఎన్. రాజేష్ మాట్లాడుతూ.. ఈ యాడ్ ఫిల్మ్ కవితలా అనిపించింది. జాన్వి ఆ కవిత్వానికి జీవం పోసింది. ఆమె నటించదు.. ఆ పాత్రగా మారిపోతుంది. ఆమె ప్రజెన్స్ సెట్లో ఒక ప్రశాంతమైన శక్తిని, ప్రకాశాన్ని నింపింది.

ఈ కొలాబరేషన్ శుద్ధత, నాణ్యతలపై నిర్మితమైన కౌశిక్ గోల్డ్ అండ్ డైమండ్స్ , కళ, హృదయంతో రూపుదిద్దుకున్న ఘట్టమనేని కుటుంబం.. రెండు చిరస్థాయి వారసత్వాల కలయికకు గుర్తుగా నిలిచింది. కౌశిక్ గోల్డ్ ఎప్పుడూ తెలుగు నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది, జాన్వి అందం, విలువలతో నిలిచి ఈ జనరేషన్ బెస్ట్ ని ప్రతిబింబిస్తుంది అని ఈ ప్రాజెక్ట్‌తో అనుబంధమైన సీనియర్ బ్రాండ్ కన్సల్టెంట్ తెలిపారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 14 2025


**మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, అస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ కాన్సర్ట్ లో సందడి చేశారు. రెహమాన్ కాన్సర్ట్ రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. అతిథులుగా హాజరైన రామ్‌చరణ్, జాన్వీ కపూర్, బుచ్చిబాబు సానా ఆడియన్స్‌లో మరింత జోష్ నింపారు. 'పెద్ది' సినిమాలోని చికిరి చికిరి లైవ్ పెర్ఫామెన్స్‌ని ఆడియన్స్ నుంచి అద్భుతమై రెస్పాన్స్ వచ్చింది. ఈ ఈవెంట్‌కు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.**

ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ.. రెహమాన్ గారి సంగీతంలో భాగమవ్వాలనేది నా చైల్డ్‌హుడ్ డ్రీం. అది నా ప్రాజెక్ట్ 'పెద్ది' తో నెరవేరినందుకు చాలా ఆనందంగా వుంది.

జాన్వి కపూర్ మాట్లాడుతూ.. పెద్ది సినిమాలో భాగమయ్యే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. మా ఫస్ట్ సింగిల్ మీకు బాగా నచ్చుతుందని అనుకుంటున్నాను. ఈ సినిమాతో మీకు ఒక డిఫరెంట్, యూనిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడానికి చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాం. చికిరి పాట ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. మొత్తం 13 దేశాల్లో టాప్ ట్రెండింగ్‌లో వుంది.

పాట విడుదలైనప్పటి నుండి అన్ని ప్లాట్‌ఫామ్‌లలో కొత్త రికార్డ్స్ నెలకొల్పుతోంది. రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి ఎమోషన్స్, మాస్ అప్పీల్ తో చేసే ఆడియో-విజువల్ ఫీస్ట్ గా నిలిచింది. బాలాజీ అద్భుతమైన సాహిత్యం, మోహిత్ చౌహాన్ మ్యూజికల్ వోకల్స్ తో సాంగ్ దేశంలోని ప్రతి మూల నుండి ప్రేక్షకులకు ఇన్స్టంట్ గా కనెక్ట్ అయ్యింది. రామ్ చరణ్ పవర్ ఫుల్ స్క్రీన్ ప్రజెన్స్ తో చికిరి వైరల్ తుఫాను గా మారింది. రూరల్ బీట్స్, ఎనర్జిటిక్ మ్యూజిక్, అద్భుతమైన విజువల్స్, రామ్ చరణ్ మాస్ ఇమేజ్ తో "చికిరి చికిరి" పాట అదిరిపోయింది.

మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" యూట్యూబ్‌లో సెన్సేషన్‌గా మారింది. దేశవ్యాప్తంగా టాప్ చార్ట్స్‌లో నెంబర్ 1 స్థానం దక్కించుకుంది. నాలుగు భాషల్లో కలిపి 53 మిలియన్ ప్లస్ వ్యూస్ సాధించింది. అంతకుముందు 13 గంటల్లోనే 32 మిలియన్ వ్యూస్ సాధించి సౌత్ ఇండియా రికార్డు క్రియేట్ చేసింది. దాదాపు మిలియన్ లైక్స్‌తో అభిమానుల ప్రేమని అందుకుంది.

ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, డాన్స్ చాలెంజ్‌లు, ఫ్యాన్ ఎడిట్స్.. ఎక్కడ చూసినా "చికిరి చికిరి" మ్యూజిక్ ఫీవర్‌నే కనిపిస్తోంది. రామ్ చరణ్ మాస్ మాగ్నటిజం, ఏఆర్.రహ్మాన్ మ్యూజిక్ మ్యాజిక్ కలసి భాషా, ప్రాంతీయ హద్దులు దాటి ఓ మ్యూజికల్ ఫెనామెనాన్‌గా మారాయి.

డైరెక్టర్ బుచ్చి బాబు సాన తన మ్యూజిక్ సెన్సిబిలిటీస్, విజువల్ సెన్స్‌ను ప్రతి ఫ్రేమ్‌లో అద్భుతంగా చూపించారు. వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమా బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పెద్ది 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.





నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఇటీవల గ్రాండ్ రిలీజ్ కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించిన "ది గర్ల్ ఫ్రెండ్" సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఈ మూవీలో దుర్గ క్యారెక్టర్ లో నటించిన ఎక్సిపిరీయన్స్ తెలిపారు యంగ్, టాలెంటెడ్ హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్.

"ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కోసం ఫస్ట్ ప్రొడ్యూసర్ ధీరజ్ నుంచి కాల్ వచ్చింది. ఆ తర్వాత రాహుల్ కలిసి స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్, నా క్యారెక్టర్ గురించి విన్న తర్వాత తప్పకుండా ఈ మూవీలో నటించాలని అనిపించింది. అమ్మాయిల గురించి ఒక మంచి విషయం చెప్పే మూవీ ఇది. ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ సినిమా కాబట్టి బాగా చూసుకుంటారనే నమ్మకం ఉంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ హ్యాపీగా ఉంది. అయితే నేను ఏ సినిమా చేసినా ఆ మూవీకి ఎలాంటి ప్రశంసలు వస్తాయని ఆశించను.

నేను తెలుగు తమిళంలో స్టార్ హీరోలతో నటించాను. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగ చైతన్య, శివకార్తికేయన్, కార్తి, విశాల్..ఇలా హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నాను. అయితే నా కెరీర్ లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదు అని ఇప్పుడు రిగ్రెట్ ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ మూవీస్ లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్స్ వేసి, ఏవో డైలాగ్స్ చెప్పిస్తారు. ఈ రొటీన్ మూవీస్ చేసేప్పుడు నేను రియలైజ్ కాలేదు గానీ ఇకపై అలాంటి మూవీస్ చేయకూడదు అని నిర్ణయించుకున్నా. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి మూవీస్ ను మన సంతృప్తి కోసం, ఏదైనా కొత్తగా నేర్చుకునేందుకు చేశాను.

ఈ చిత్రంలో దుర్గ క్యారెక్టర్ లో నటించాను. ఫస్టాఫ్‌లో కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు నా క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయంవేసింది. కానీ ఆ తర్వాత డైరెక్టర్ రాహుల్ నా క్యారెక్టర్ ను తీర్చిదిద్దిన విధానంతో హ్యాపీగా ఫీలయ్యా. రాహుల్ చాలా సెన్సిటివ్ డైరెక్టర్. నా క్యారెక్టర్ ఒక్కటే కాదు, అన్ని పాత్రలను చేయి పట్టి నడిపించారు. కమర్షియల్ మూవీస్‌లో మాతో ఓవర్ యాక్షన్ చేయిస్తారు. దుర్గ పాత్రలో నటించేప్పుడు ఫస్ట్ నేను అలాగే ఓవర్ ఎక్స్ ప్రెషన్స్ ఇస్తూ నటించా. రాహుల్ వచ్చి, ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ టోన్ డౌన్ చేసి యాక్ట్ చేయమని అన్నారు. అలా ఆంథెటిక్‌గా, సహజంగా దుర్గ క్యారెక్టర్‌లో నటించ గలిగాను. నా క్యారెక్టర్ నాతోనే డబ్బింగ్ చెప్పించారు. అమెరికన్ యాక్సెంట్ లో మాట్లాడమన్నారు. దాంతో దుర్గ పాత్ర మరింత నేచురల్‌గా స్క్రీన్ మీద కనిపించింది. థియేటర్ లో మూవీ చూశాను. కొన్ని సీన్స్ కైతే అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు.

ఈ చిత్రంలో నాకు అవకాశం వచ్చేసరికే రశ్మికను భూమా పాత్రకు తీసుకున్నారు. నేను భూమా పాత్రలో నటించాలని ఎప్పుడూ అనుకోలేదు. హాలీవుడ్ లో మూవీస్ చూస్తే హీరో హీరోయిన్ విలన్ ఇలా విభజన ఉండదు. ప్రతి ఒక్కరూ కథకు కాంట్రిబ్యూట్ చేసేలా క్యారెక్టర్స్ చేస్తారు. ఈ చిత్రంలో రాహుల్ అలాంటి ప్రయత్నమే చేశారు. అన్ని పాత్రలను జస్టిఫై చేసేలా మూవీ రూపొందించారు. దుర్గలా ఉండాలంటే ముందు అంతా భూమాలాగే ఉంటారు. దుర్గలా ఉండే ధైర్యం మొదట్లోనే ఎవరికీ ఉండదు. పేరెంట్స్, ఫ్రెండ్స్, సొసైటీ ఎవరైనా మనల్ని అర్థం చేసుకోకుంటే సఫోకేషన్ ఫీల్ కలుగుతుంది. ఈ అనుభవం అబ్బాయిలకైనా ఎదురవుతుంది.

నా కెరీర్ పరంగా అసంతృప్తిగానే ఉన్నా, అయితే నటిగా సంతృప్తి ఉంది. పెద్ద పెద్ద స్టార్స్ తో కలిసి నటించాను. అయితే నాది అవకాశాల కోసం ఆరాటపడే తత్వం కాదు. నాకు వచ్చే సినిమా తప్పకుండా దక్కుతుందని నమ్ముతా. యూఎస్ నుంచి ఇండియాకు వచ్చినప్పుడు నా నేటివ్ ప్లేస్ కేరళకు వెళ్లలేదు. డైరెక్ట్ గా హైదరాబాద్ వచ్చా. అప్పటి నుంచి హైదరాబాద్ వీడలేదు. మలయాళంలో పృథ్వీరాజ్ ఆడుజీవితం సినిమాకు ఆడిషన్ చేశా, కానీ ఆ మూవీ చేయలేకపోయా. మంచి అవకాశం వస్తే మలయాళంలో మూవీ చేస్తా. దీక్షిత్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. తను డెడికేషన్ ఉన్న యాక్టర్. మేము కాంబినేషన్ సీన్స్ కోసం ప్రిపేర్ అయి చేశాం.

ప్రొడ్యూసర్ ధీరజ్ తో గతంలో ఊర్వశివో రాక్షసివో సినిమా చేశాను. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి చిత్రాలు వర్కవుట్ కావాలంటే ధీరజ్ లాంటి మంచి ప్రొడ్యూసర్ ఉండాలి. మంచి టీమ్ కుదరకే గతంలో కొన్ని ఫీమేల్ సెంట్రిక్ మూవీస్ ఆదరణ పొందలేకపోయాయి. మా మూవీలో చూపించినట్లు మహిళకు ఎన్నో కండీషన్స్ ఈ సొసైటీ పెడుతుంటుంది. ఎలా మాట్లాడాలి, ఎలాంటి డ్రెస్ వేసుకోవాలి, ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, పిల్లలు ఎప్పుడు కనాలి..ఇలాంటి షరతులెన్నో వుమెన్ పై ఉంటాయి. మగవారికి ఉద్యోగం, సంపాదన తప్ప మిగతా ఇలాంటి కండీషన్స్ ఏవీ ఉండవు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్స్ స్టేజ్ లో ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర





శివ ఓ మ్యాజిక్. 4K డాల్బీ ఆట్మాస్ రీరిలీజ్ వెర్షన్ చూస్తున్నప్పుడు కొత్త సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ రీరిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది: ప్రెస్ మీట్ లో కింగ్ నాగార్జున

శివ మేడ్ ఫర్ వన్ అండ్ ఓన్లీ నాగార్జున. ఆయన్ను తప్ప మరొకరని ఊహించుకోలేను. శివ రీరిలీజ్ 4K డాల్బీ ఆట్మాస్ లో గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: రామ్ గోపాల్ వర్మ

కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ ‘శివ’ బాక్సాఫీసు రికార్డులుని తిరగరాస్తూ ఇండియన్ సినిమాను ‘బిఫోర్ శివ’, ‘ఆఫ్టర్ శివ’గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4K డాల్బీ ఆట్మాస్ లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు స్పెషల్ ప్రీమియర్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో కింగ్ నాగార్జున, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పాల్గొన్నారు.

**రాము గారు.. 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్స్‌లో అంతే ఎక్సయిట్మెంట్ ఉంది. ముఖ్యంగా మ్యూజిక్ క్వాలిటీ చాలా అద్భుతంగా ఉంది. రీరిలీజ్ కోసం సౌండ్ లో ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

సౌండ్ క్యాలిటీ ఎన్హెన్స్ అయ్యిందని చెప్పడం చాలా ఆనందంగా ఉంది. ఒరిజినల్ లో ఉండే ఫ్లేవర్ పోకుండా ఏఐ టెక్నాలజీని వాడి బెటర్ ఎఫెక్ట్ ఇవ్వడం కోసం వర్క్ చేసాము. అది మీ అందరికీ నచ్చడం హ్యాపీగా ఉంది.

**నాగార్జున 36 ఏళ్ల తర్వాత మళ్లీ సినిమా చూస్తున్నప్పుడు ఏమనిపించింది?**

36ఏళ్ల తర్వాత రీరిలీజ్ లో ఇలా కలుస్తామని నేను కలలో కూడా అనుకోలేదు. శివకి ఇంత ఆదరణ కల్ట్ ఫాలోయింగ్ ఉంటుందని కలలో కూడా అనుకోలేదు. రాము అప్పుడు ఎంత ఇష్టపడి ప్రతిదీ కేర్ తీసుకుని చేశాడో రీ రిలీజ్ కోసం కూడా గత ఆరు నెలల నుంచి అంతే ఇష్టంతో వర్క్ చేశారు. సౌండ్ అద్భుతంగా వినిపిస్తుంది అని అంటున్నారు. ఇదంత రాము చేసిన ఎఫర్ట్. డాల్బీ అట్మాస్ కి తగ్గట్టుగా ఈ సౌండ్ ని రీ క్రియేట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ టీం చాలా అద్భుతంగా చేశారు. మీరు చూసి ఎంత ఇంప్రెస్ అయ్యారు మొన్న నేను చూసి అంతే కొత్తగా ఫీలయ్యా. కొత్త సినిమా చూసినట్టుగా అనిపించింది. సినిమా రిలీజ్ అయినప్పుడు కూడా సౌండ్ బాగుందనే కాంప్లిమెంట్స్ వచ్చాయి. ఫస్ట్ టైం నేను సౌండ్ బాగుంది అనే టాకు శివ సినిమా కోసం విన్నాను.

శివ మాకు చాలా పర్సనల్. ఇది 50 ఇయర్స్ ఆఫ్ అన్నపూర్ణ స్టూడియోస్. 50 ఇయర్స్ యానివర్సరీ రోజున సినిమాని రీరిలీజ్ చేయాలనుకున్నాం. నిజానికి పదేళ్ల క్రితమే 4కే చేసాము .అయితే అప్పుడు డాల్బీ జరగలేదు. ఇప్పుడు అన్ని హంగులతో ఒక స్పెషల్ అకేషన్ లో సినిమా రిలీజ్ చేస్తున్నాం. నిజానికి ఇది ఏదో ప్రాఫిట్ వస్తుందని చేయలేదు. సినిమాకి ఏం కావాలో అన్ని రాము అడిగాడు. మేమిచ్చాం.

**నాగార్జున శివ ఒక ట్రెండ్ సెట్టర్ ఫిల్మ్ అవ్వడానికి కారణం ఏమని భావిస్తున్నారు?**

రాము స్ట్రాంగ్ విజన్, కన్విక్షన్తో వచ్చారు. సినిమాని ఇలా కూడా తీయొచ్చని చూపించారు. నేను కూడా చాలాసార్లు ఎందుకు ఇది కల్ట్ సినిమా అయిందని భావిస్తుంటాను. సంథింగ్ మ్యాజిక్ జరిగింది.

**నాగార్జున అమల గారిని స్క్రీన్ మీద చూసినప్పుడు ఎలా అనిపించింది?**

వెరీ నోస్టాలజిక్ ఫీలింగ్. సినిమా చూసినప్పుడు అమల ఊర్లో లేదు. couldn%µ%t take my eyes off you అని మెసేజ్ పెట్టాను (నవ్వుతూ). సినిమా చూస్తున్నంతసేపు ఫెంటాస్టిక్ మెమ సినిమాలో ప్రతిదీ గ్రేట్ మెమరీ.

**నాగార్జున గారు శివ చూసిన తర్వాత నాన్నగారు ఏమన్నారు?**

‘సినిమా చాలా పెద్ద హిట్. చాలా మంచి సినిమా చేశావ్. ఇది ఎక్కడికి వెళ్లి ఆగుతుందో తెలియదు’ అన్నారు

**రాము గారు మళ్ళీ శివ తీస్తే ఎవరితో చేస్తారు?**

శివ మేడ్ ఫర్ వన్ అండ్ ఓన్లీ నాగార్జున.

**నాగార్జున గారు శివ సినిమాలో ఛాలెంజింగ్ అనిపించింది ఏమిటి?**

ఇందులో ఛాలెంజ్ ఏమీ లేదు. సినిమాని చాలా ఇష్టపడి చేశాం. శివ బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. ప్రతిదీ ఒక న్యూ ఎక్స్పీరియన్స్. నేను అప్పటికే 8 సినిమాలు చేశాను. అయినప్పటికీ శివ అనేది నాకు షూటింగ్ పరంగా కూడా కొత్త ఎక్స్పీరియన్స్.

**నాగార్జున గారు.,, వర్మగారి మీద మీకు ఎప్పుడు కాన్ఫిడెన్స్ వచ్చింది?**

శివ సినిమాకి ముందే రాముతో ఒక సినిమా చేయాలని ఫిక్స్ అయిపోయాం. తను నా అవుట్ డోర్ షూటింగ్స్ కి వచ్చేవాడు. అప్పుడే ఫిక్స్ అయిపోయాం. తన కథ నచ్చింది. తన సెన్సిబిలిటీస్ కూడా నాకు చాలా ఇష్టం. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత నేను మళ్ళీ వెనక్కి వెళ్ళను.

**నాగార్జున గారు శివ రీ రిలీజ్ క్వాలిటీ చాలా అద్భుతంగా ఉంది.. రీ రిలీజ్ సినిమాకి ఇది ఒక కొత్తబాట చూపిస్తుందని భావిస్తున్నారా?**

కచ్చితంగా. మనకు ఎన్నో క్లాసిక్స్ ఉన్నాయి. అవన్నీ కూడా మనం చూడాలనుకుంటున్నాం. ప్రతిభాషలో చూడాల్సిన క్లాసిక్స్ ఉన్నాయి. వాటన్నిటికీ శివ ఒక పాత్ క్రియేట్ చేస్తుందని భావిస్తున్నాను. దానికి కూడా రామునే ఆద్యుడుగా నిలుస్తాడని భావిస్తున్నాను.

**నాగార్జున గారు.. ఈ సినిమా కథ అన్న రాంగోపాల్ వర్మ గారు చెప్తుంటే మీరు ఏం ఆలోచించారు?**

శివకి ముందు గీతాంజలి చేశాను. అక్కడి నుంచి కొంచెం చేంజ్ ఓవర్ మొదలైంది. అంతకు ముందు చేసిన సినిమాలు నాకు అంతగా నచ్చేవి కాదు. నా క్యారెక్టర్స్ నాకు కాస్ట్యూమ్స్ నచ్చట్లేదు.ఇతర సినిమాలని దర్శకుల్ని విమర్శించడం నా ఉద్దేశం కాదు అవి నాకు పర్సనల్‌గా నచ్చట్లేదు. అలాంటి సమయంలో మణిరత్నం గారు గీతాంజలితో వచ్చారు. తర్వాత రాము శివ కథతో వచ్చారు. ఇద్దరు దర్శకులు కూడా మాస్టర్స్. వారి సెన్సిబిలిటీస్ నాకు ఇష్టం. రెండు సినిమాలు చాలా అద్భుతంగా వర్కౌట్ అయ్యాయి.

**రాము గారు సైకిల్ చైన్ ఐడియా ఎలా వచ్చింది?**

నాగార్జున క్యారెక్టర్ ఒక స్టూడెంట్. తన రౌడీ కాదు. కానీ ఒక సిచువేషన్ లో తన చేతిలో వెపన్ ఉండాలనుకున్నప్పుడు, అది నేచురల్ గా ఉండాలి. అలాంటి సమయంలో తన దగ్గరలో ఉండే ఏదైనా ఒక వెపన్ లాంటిది కావాలనుకున్నాం. అలా సైకిల్ చైన్ ఐడియా క్రియేట్ అయింది.

**నాగ్ గారు శివ చూస్తున్నప్పుడు ఫ్యూచర్ లో ఇంలాంటి సినిమాలు చేయాలని ఆలోచన కలిగిందా?**

రాము శివ క్యారెక్టర్ అందులో ఉన్న హీరోయిజం గురించి ఒక నోట్ పంపించాడు. బ్యూటిఫుల్ నోట్ అది. అలాంటి క్వాలిటీస్ ఉండే క్యారెక్టర్స్ ఇకపై నేను చేయబో సినిమాల్లో పెట్టుకోవాలి. అలాంటి సిమిలర్ క్వాలిటీస్ ఉండాలని చాలా ఇన్స్పైర్ అయ్యాను.

**నాగార్జున గారు మీ వందో సినిమా ఒక కొత్త డైరెక్టర్ కి ఇవ్వడం వెనుక మీ థాట్ ప్రాసెస్ ?**

నో థాట్ ప్రాసెస్. ఓన్లీ మనసుకు నచ్చింది చేయడమే. దాని గురించి పెద్దగా ఆలోచించేదేం లేదు.

**నాగార్జున గారు నాగచైతన్య అఖిల్ శివ సిమాని సీక్వెల్ చేస్తే మీరు యాక్సెప్ట్ చేస్తారా?**

వాళ్లకి అంత కరేజ్, గట్స్ ఉన్నాయని నేను అనుకోవడం లేదు (నవ్వుతూ)

**రాము గారు రెండు సాంగ్స్ కట్ చేసి రీరిలీజ్ చేశారు కదా ఆ పాటలకి కూడా ఫ్యాన్స్ ఉన్నారు?**

సౌండ్ క్వాలిటీ ఇంత పెరిగాక సాంగ్స్ స్లోడౌన్ చేస్తాయని మాకు అనిపించింది. అందుకే ఆ రెండు సాంగ్స్ తీయడం జరిగింది అప్పుడు సినిమాలో ఐదు పాటలు ఉండాలనే ఫార్ములా ఉండేది. ఇప్పుడు మాకు ఛాన్స్ దొరికింది. తీసేసాం. అయితే సినిమా ఎండ్ లో సాంగ్స్ ని అటాచ్ చేశాను. ఫ్యాన్స్ ఎంజాయ్ చేయొచ్చు (నాగార్జున)

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 14 2025










నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





కంగనా శర్మ